యాదగిరిగుట్టలో వైభవంగా నిత్యోత్సవాలు



నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 19 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు వైభవంగా సాగాయి. గురువారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వయంభుమూర్తులు, సువర్ణమూర్తులకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.16,87,314 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

అతి త్వరలో బునాదిగాని కాల్వ పనులు ప్రారంభం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

రైతు సేవా సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, సెప్టెంబర్ 19 : బునాదిగాని కాల్వ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. పట్టణంలోని రైతు సేవా సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో జరిగిన సమీక్ష సమావేశంలో బునాదిగాని కాల్వను అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు పూర్తి చేసేందుకు రూ.269 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మోత్కూరుకు ఆర్టీసీ బస్ డిపో మంజూరైనట్లు, బిక్కేరు వాగుపై ఉన్న పురాతన వంతెనను వెడల్పు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. రూ.1.37 కోట్లతో ఆసిఫ్‌నెహర్ కాల్వ పూర్తి చేయించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పలు పంచాయతీ రోడ్ల అభివృద్ధికి రూ.45.33 కోట్లు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. మోత్కూరు పీహెచ్‌సీని 30 పడకల దవాఖానగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆరు నెలల్లో రూ.18వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి దేశంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతులకు పంట రుణాల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు. మోత్కూరు ఎఫ్ఎస్‌సీఎస్ రూ.2 కోట్లు, అడ్డగూడూరు పీఏసీఎస్ రూ.2.50 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీఓ శ్రీధర్, సీఈఓ కె.వరలక్ష్మి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తా

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరగా.. వాటి పరిష్కారానికి కృషి చేయాలని పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి 30పడకల దవాఖానగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. పీహెచ్‌సీ ఖాళీ స్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏఈలు సందీప్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, మశ్చేందర్, పంచాయతీ అధికారి కేదారీశ్వర్, మాజీ ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, పాశం సత్తిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రాంరెడ్డి, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 19 : పట్టణంలో జలీల్‌పుర మసీదు కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జలీల్‌పుర మసీదు నుంచి సమ్మద్ చౌరస్తా, కుమ్మరివాడ, నల్లగొండ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ముస్లింలకు శుభాకంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చారన్నారు. శాంతితోనే అభివృద్ధి సాధ్యమని, మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని ప్రవక్త సూత్రాలను అందించారని చెప్పారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, ఖాజాం అహ్మద్, సలాహుద్దీన్, సుజావుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాపాలన ముసుగులో నియంత పాలన

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య
- ప్రజాభవన్ ముట్టడి నేపథ్యంలోజిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

రాజాపేట : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 19 : ప్రజాపాలన ముసుగులో సీఎం రేవంత్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. రుణమాఫీ కాని రైతులు చేపట్టిన చలో ప్రజాభవన్‌కు అనుమతులు లేవని బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. నిర్బంధాలు, అరెస్టులు, ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని, అరెస్టులకు బెదిరేది లేదని పేర్కొన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గడ్డం చంద్రం, ర్యాకల రాజు, బండి వాసు, దండబోయిన వీరేశం, శ్రీనివాస్, యాదాద్రి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

ఆలేరు టౌన్/ రాజాపేట/ ఆత్మకూరు(ఎం)/ తుర్కపల్లి/ బీబీనగర్/ భూదాన్ పోచంపల్లి/ అడ్డగూడూరు/ మోత్కూరు/ గుండాల/ మోటకొండూరు/ వలిగొండ : ప్రజాభవన్ ముట్టడికి బయల్దేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ఆయా మండలాల్లో ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఆలేరులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశ్ గౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, విజయ్, కుమార్, రవి అరెస్టు అయ్యారు. రాజాపేటలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మహిళాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు గోపాల్ గౌడ్, భాస్కర్‌గౌడ్, వీరేశం, జశ్వంత్‌ను అరెస్టు చేశారు. ఆత్మకూరు(ఎం) మండలంలో గట్టు అశోక్, జిల్లాల మల్లారెడ్డి, బోదాసు భిక్షపతి, తుర్కపల్లి మండలంలో తలారి శ్రీనివాస్, బూక్యా రవీందర్, రాసాల ఐలేశ్, కోట రాజు, భాస్కర్‌నాయక్, లచ్చిరాం, సత్తయ్య, బీబీనగర్ మండలంలో బొక్క జైపాల్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, జక్కి నగేశ్, భాషబోయిన బాలప్రసాద్, కందాడి బాల్‌రెడ్డి, ఆల్వ లింగారెడ్డి, కృష్ణ, మల్లేశ్, స్వామినాయక్, వెంకటేశ్ భూదాన్ పోచంపల్లి మండలంలో గునిగంటి మల్లేశ్‌గౌడ్, చింతకింది కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అడ్డగూడూరు మండలంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కడారి సైదులు, నాయకులు రవి, పరమేశ్, నరేశ్, మోత్కూరులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, నాయకులు కొణతం యాకూబ్‌రెడ్డి, కొండ సోంమల్లు, జంగ శ్రీను, అన్నందాసు విద్యాసాగర్, క్రాంతికుమార్‌రెడ్డి, అశోక్, రమేశ్, నర్సిరెడ్డి, గుండాల మండలంలో మందడి రామకృష్ణారెడ్డి, మాదరబోయిన శ్రీనివాస్, అట్ల రంజిత్‌రెడ్డి, నాగెల్లి రమేశ్, గడ్డమీది మహోదయ్, జటంగి రాజు, మోటకొండూర్ మండలంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నాయకులు బురాన్, మహేశ్, జహంగీర్, నరేశ్, నవీన్, ప్రశాంత్, బాలకృష్ణ, వలిగొండ మండలంలో జానీ అఫ్రోజ్, కళ్లెం మారయ్య, బల్గూరి నరేశ్‌రెడ్డి, పోలెపాక సత్యనారాయణ, నానచర్ల శ్రీనివాస్ అరెస్టు అయ్యారు.

ఆలేరు టౌన్ : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

గుండాల : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఆత్మకూరు(ఎం) : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి : పోలీసుల అదుపులో నాయకులు, రైతులు

వలిగొండ : పోలీసులు అరెస్టు చేసిన నాయకులు

రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరు : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

భూదాన్ పోచంపల్లిలో..

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, సెప్టెంబర్ 19 : మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీలో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం ప్రారంభించారు. వడ్డెర కాలనీ నుంచి అంగడి బజారు వరకు ఉన్న మెటల్ రోడ్డును సీసీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : డీఆర్‌డీఓ

రెడ్లరేపాకలో మహిళా సంఘాల సభ్యులతో కలిసి పిచ్చిమొక్కలు తొలగిస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

వలిగొండ, సెప్టెంబర్ 19 : పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రెడ్లరేపాక, టేకులసోమారం గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తుందన్నారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలని సూచించారు. తడి, పొడి చెత్త వాడకం, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదనపు డీఆర్‌డీఓ సురేశ్, డీపీఎం బి.శ్రీనివాస్, ఏపీఎం జానీ, ఏపీఓ పరశురాం, సీసీ అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు పోషకాహారం పట్ల అవగాహన పెంచుకోవాలి

పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తున్న జాతీయ పోషకాహార సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హారిక, శ్రీలత

బొమ్మలరామారం, సెప్టెంబర్ 19 : విద్యార్థులు పోషకాహారం పట్ల అవగాహన పెంచుకోవాలని జాతీయ పోషకాహార సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హారిక, శ్రీలత అన్నారు. జాతీయ పోషణ మాసోత్సవాలను పుసస్కరించుకొని మండలంలోని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధుల నివారణలో పోషకాహారం పాత్ర, సరైన ఆహారం తీసుకోకపోతే వచ్చే వ్యాధులు, ఇబ్బందుల గురించి వివరించారు. అనంతరం పోషకాహారం - విద్యార్థులు అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం పగిడిపల్లి నిర్మలజ్యోతి, ఉపాధ్యాయులు ముఖిత్, నాగజ్యోతి, జహంగీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జనగాం జిల్లా కో ఆర్డినేటర్‌గా శ్రీనివాస్

నియామక పత్రం అందుకుంటున్న పోరెడ్డి శ్రీనివాస్

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 19 : ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోరెడ్డి శ్రీనివాస్ మున్నూరు కాపు సంఘం జనగాం జిల్లా కో ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆ సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమరావు శ్రీనివాస్‌కు గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి మాట్లాడుతూ సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, సంఘం నాయకులు వి.ప్రకాశ్, విఠల్, మీసాల చంద్రయ్య, వీఆర్ మహేందర్, రవిచంద్ర, గుజ్జ రమేశ్, కడారి రమేశ్, సత్యం శ్రీనివాస్, విష్ణు, జగతి పాల్గొన్నారు.

ఈ నెల 21న సమగ్ర కులగణనపై సదస్సు

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఈ నెల 21న సమగ్ర కుల గణన, సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై సదస్సు నిర్వహిస్తున్నట్లు కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు జ్ఞానేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా పూర్వ కలెక్టర్ చిరంజీవులు హాజరు కానున్నారని తెలిపారు. సమగ్ర కుల గణన చేపట్టి సామాజిక న్యాయం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

పెండింగ్ బిల్లులు ఏకకాలంలో చెల్లించాలి : టీయూపీఎస్

రాజాపేట : రాష్ట్ర ప్రభుత్వం డీఏలు విడుదల చేసి పెండింగ్ బిల్లులను ఏకకాలంలో చెల్లించాలని తపస్ జిల్లా కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, బదిలీతోపాటు ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో టీపీయూఎస్ మండల ప్రధాన కార్యదర్శి పున్నం సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు పలుగుల రాజు, జానయ్య, నాందేవ్, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ఆలేరు టౌన్ : అండర్-14, 17 క్రీడల్లో భాగంగా బాలబాలికలకు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య గురువారం క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొంది పాఠశాల ఖ్యాతిని చాటాలని పేర్కొన్నారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, దయాల సంపత్, మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వామివారికి తిరుప్పావడ సేవ

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం తిరుప్పావడ సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 450 కిలోల అన్న ప్రసాదం, లడ్డూ, వడ, పులిహోర, పిండి వంటలను స్వామివారికి నివేదన చేసి అర్చకులు మంగళ హారతులు ఇచ్చారు. అంతకుముందు స్వామివారికి సుప్రభాత, తోమాల సేవలు, నిత్య కల్యాణ కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

విధులకు హాజరుకాని వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

వలిగొండ, సెప్టెంబర్ 19 : విధులకు రెగ్యులర్‌గా హాజరు కాని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వామిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గురువారం ఒక ప్రకటనలో కోరారు. గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పీహెచ్‌సీని సందర్శించిన సమయంలో వైద్యాధికారి స్వామి అందుబాటులో లేడన్నారు. సాధారణ రోజుల్లో ఆయన విధులకు రెగ్యులర్‌గా హాజరు కారని రోగులు చెప్తున్నారని తెలిపారు. జిల్లా వైద్యాధికారులు స్పందించి ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

శాఖా గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

వలిగొండ, సెప్టెంబర్ 19 : మండలంలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన గణేశ్ యూత్ అధ్యక్షుడు చిన్నం వెంకటేశం రూ.10వేల విలువైన పుస్తకాలను మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయానికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో కోల అశోక్, జువ్వగాని కృష్ణ, కోల మల్లేశ్, జువ్వగాని రవి, కల్కూరి శ్రీకాంత్, గుణగంటి సాయి, గ్రంథాలయ అధికారి పిట్టల ఆంజనేయులు పాల్గొన్నారు.

'పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరిస్తాం'

డీపీఓ సునందకు వినతి పత్రం ఇస్తున్న గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరిస్తామని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి అదనపు కలెక్టర్ గంగాధర్, డీపీఓ సునందకు వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.పది లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని తక్షణమే అమలు చేసి పోస్టాఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య, రెడ్డబోయిన ఐలయ్య, నాయకులు శంకర్, శీను, పాపయ్య, హనుమంతు, సువర్ణ, పెంటమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మోత్కూరు, సెప్టెంబర్ 19 : పాఠశాలల సమాఖ్య జూడో రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. పట్టణంలోని ఓ పాఠశాలలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ బి.బాలకృష్ణ తెలిపారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో వరంగల్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు అన్నెపు వెంకట్, పి.బాలరాజు, టి.గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబర్ 19 : స్థానిక ప్రైవేటు పరిశ్రమ అందజేసిన రెండు లక్షల రూపాయల విలువైన నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లను మండలంలోని పంతంగి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ అందజేశారు. పేద విద్యార్థుల విద్యాకు సహకరిస్తున్న పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

'లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి'

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 19 : మండలంలోని ఓ గ్రామంలో మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురుపంగ ప్రకాశ్, వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం వారు మాట్లాడుతూ వికలాంగుల పరిరక్షణ చట్టం -2016 సెక్షన్ 91, 92 ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. బాధితురాలికి రూ.5లక్షల పరిహారం అందించాలని, లేకుంటే ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, నాయకులు శ్రీహరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు బీబీనగర్ విద్యార్థులు

విద్యార్థులతో ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి షేక్ ఫర్వేజ్

బీబీనగర్, సెప్టెంబర్ 19 : రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు మండల విద్యార్థులు ఎంపికయ్యారని ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, జూడో కోచ్ షేక్ ఫర్వేజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూడో పోటీల్లో బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని సాయి మోహిత్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. బాలికల 27 కిలోల విభాగంలో ఎన్.సౌమ్య ద్వితీయ, బాలురు 35కిలల విభాగంలో ఎం.మణిదీప్ ప్రథమ, 40కిలోల విభాగంలో కె.కౌశిక్ ద్వితీయ, 50కిలోల విభాగంలో డి.సాయి వైభవ్ ద్వితీయ, 30 కిలోల విభాగంలో హేమంత్ ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు. వీరు సెప్టెంబర్ 23 నుంచి 25వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ డి.బ్రహ్మం, ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి షేక్ ఫర్వేజ్, తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ కోశాధికారి పి.బాలరాజు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఆత్మకూరు(ఎం)లో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్-14, 17 విభాగాల్లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్ పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా పోటీలను ఆత్మకూరు(ఎం) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహదేవరెడ్డి ప్రారంభించారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కూరెళ్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం దామోదర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

రాజాపేట, సెప్టెంబర్ 19 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు గౌటె లక్ష్మణ్ గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలబాలికల అండర్ -14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలు జరిగాయి. పోటీలు శుక్రవారంతో ముగుస్తాయని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని క్రీడల కార్యదర్శి, పీఈటీ మధు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సట్టు జయమ్మ, మంజులారెడ్డి, పీఈటీలు శోభారాణి, ప్రభ, వరలక్ష్మి, సంపత్, ఆశాబేగం పాల్గొన్నారు.